

# నవభూమి వరంగల్

అనుబంధం

గురువారం 31 అక్టోబర్,2024 పేజీలు:3

www.epaper.navabhoomi.in


సీసీ కెమెరాల ఏర్పాట్లలో

# మేము సైతం

- సీసీ కెమెరాల ఏర్పాట్లలో మేము సైతం అంటున్న
- వ్యాపారస్తులు,రాజకీయ నాయకులు
- కాటారం మండల కేంద్రంలో 60 సీసీ కెమెరాలు
- ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్న కాటారం పోలీస్ శాఖ
- స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న వ్యాపారస్తులు,రాజకీయ నాయకులు





**కాటారం,అక్టోబర్ 30 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాట్ల కొరకు పోలీస్ శాఖ వారు చేసే ప్రయత్నాలకు వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు,కొంతమంది మేము సైతం అని స్వచ్ఛందంగా కూడా విరాళాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు.మండల కేంద్రం లోని గారెపల్లి లో మూడు ప్రధాన కూడళ్లలో చింతకాని క్రాస్ నుండి ప్రభుత్వ హాస్పిటల్ వరకు,అలాగే అంబేద్కర్ కూడలి నుండి కాటారం స్టేజ్ పెట్రోల్ పంప్ వరకు 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ వారు నిర్ణయించడంతో స్వచ్ఛందంగా అన్ని సంఘాలు ముందుకు వచ్చి విరాళాలు ఇస్తున్నారు.మంగళ వారం రోజున సిమెంట్ బ్రిక్స్ వారు 33,000/- రూపాయలు ప్రకటించి కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ కు అందజేశారు.బుధవారం మధ్యాహ్నం ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ మ్యాక అభినవ్ ఆద్వర్యంలో కాటారం సీఐ నాగార్జున రావు కు 1,00,000/- ఒక లక్ష రూపాయల నగదు అందజేశారు.అలాగే బుధవారం సాయంత్రం మెడికల్ షాప్స్ అండ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అసోసియేషన్ వారు మేము సైతం అంటూ కాటారం ఎస్ఐ ఆద్వర్యంలో 2,00,000/- రెండు లక్షల రూపాయల చెక్కును సీఐ నాగార్జున రావు కు అందజేశారు.అలాగే రాజకీయ నాయకులు కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య 25,000/-,మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ 21,000/-,సీసీ కెమెరాల ఏర్పాట్ల కొరకు విరాళాలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు.స్వచ్ఛందంగా విరాళాలు అందజేసిన వారిని పలువురు అభినందించారు. ఇంకా పెద్ద ఎత్తున రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు విరాళాలు అందజేసి కాటారం మండల కేంద్రాన్ని నిఘా నేత్రాలతో బంధించాలని పోలీస్ లు,గ్రామ ప్రజలు,వ్యాపారస్తులు కోరుతున్నారు.కాటారం గ్రామ పంచాయతీ పరిరక్షణ కోసం,శాంతి భద్రతల రక్షణ కోసం,దొంగ తనాలు జరుగకుండా కంటికి రెప్పలా కాపాడు కోవడం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని పలువురు కోరుతున్నారు.కాటారం పోలీస్ శాఖ వారు ఒక మంచి ఆలోచనతో మంచి కార్యక్రమం చేపట్టారు కనుక మన గ్రామ పంచాయతీ అభివృద్ధిలో తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ సహకరించాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




పాలకుర్తి ఎమ్మెల్యే,కాంగ్రెస్ ఇన్చార్జిలను

## మర్యాదపూర్వకంగా కలసిన మచ్చ సురేష్



**నవభూమి జనగామ ప్రతినిధి అక్టోబర్(30)** పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల.యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమా%శీ%డ్ల ఝాన్సీరెడ్డిలను తొర్రూరుపట్ట ణ చాంబర్ఆఫ్ కామర్స్ నూతనఅధ్యక్షులు మచ్చ సురేష్తో పాటు పాలకవర్గం సభ్యులు మర్యాదపూర్వకంగాకలసిపుచ్చగుచ్చాలను అందజేస్తూ శు భాకాంక్షలు తెలిపారు.గత మూడురోజుల క్రితం జరిగిన మహబూబా బాద్ జిల్లా తొర్రూరు పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లోవిజయం సాధించిన ఛాం బర్ ఆఫ్ కామర్స్ నూతనఅధ్యక్షులు మచ్చ సురేష్తో పాటు పాలకవర్గసభ్యులు బుధవా రం పాలకుర్తిఎమ్మెల్యేమామిడాల యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతనఅధ్యక్షులుగా మచ్చ సురేష్ విజయంసాధించడంతో సురేష్తోపాటుపాలక వర్గానికిఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజక వర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ చాంబర్ ఆఫ్ కామర్స్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. వ్యాపారస్తుల సంక్షేమానికి చాంబర్ ఆఫ్ కామర్స్ కృషి చేయాలని సూచించారు.

## బాలికల భద్రతకు భరోసా అందించాలి



## ఝూన్సిరెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని పాలకుర్తి సోమేశ్వర ఆలయంలో పూజలు

### కాంగ్రెస్ పార్టీ అభిమాన నాయకులు మొగుళ్ళ.కుమార్ గౌడ్



**పాలకుర్తి జఅక్టోబర్ (30)** పాలకుర్తినియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇంచార్జీ నాయకురాలు హనుమాడ్ల .ఝూన్సి రాజేం దర్ రెడ్డి ఆయురారోగ్యాలతో చల్లగా ఉండా లని కోరుతూ బుధవారం పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆల యంలో కాంగ్రెస్పార్టీ అభిమాన నాయకులు మొగుళ్ళ.కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్-30:** నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లాలోని లింగాల ఘనపురంమండలం పటేల్ గూడెం, జనగామ మండలం పెంబర్తి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఆలస్యంలేకుం డా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని, ఏయే కేంద్రంలోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకు తెలిపారు. తేమశాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు అన్నికేంద్రల్లోమెడికల్ కిట్స్అందుబాటులో ఉండాలన్నారు.రైతులకి ఏమైనా అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే స్పందించి తగు టాబ్లెట్ ఇవ్వాలన్నారు.కొనుగోలు కేంద్రల్లో సమస్యలు ఏమైనా ఎదురైతే తమ దృష్టికి తీసుకవస్తే తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను, కొనుగోలు చెల్లింపులకు గన్ని సంచులకు సంబందించిన వివరాల రిజిష్టర్లను, ఆన్లైన్ ప్రక్రియను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలిం చారు.ఈకార్యక్రమంలో సివిల్ సప్లై అధికా రులు మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్లోధాన్యం పేరుకు పోవ డంతో ప్రభుత్వ కేంద్రంలో రెండు రోజుల బంద్

**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్-30:** జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకెపి ప్రభుత్వకొనుగోలుకేంద్రంలోని దాన్యం పేరుకుపోయినందున ఐకెపి ప్రభుత్వ కొను గోలు కేంద్రం 31నగురువారం, 01వతేదిన శుక్రవారం వరకు రెండురోజుల పాటు ప్రభు త్వ కొనుగోలు కేంద్రాన్ని బంధ్ చేయడం జరుగునని ఇట్టి విషయాన్ని జిల్లాలోని రైతు సోదరులు గమనించగలరని వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ బసుక.శివరాజ్ యాదవ్ కోరుతున్నారు.



# బాలికల భద్రతకు భరోసా అందించాలి

◆ బాలికా సాధికారికత క్లబ్‌లతో ప్రత్యేక అవ గాహన కలిగించాలి ◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్-30:** జిల్లాలోని అన్నిపాఠశాలల్లోబాలికాశిశుసాధి కారతక్లబ్బులు ఏర్పాటుచేసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలె క్టర్ రిజ్వాన్ బాషా షేక్అన్నారు.బాలికా శిశు సాధికారత క్లబ్‌లఏర్పాటుపై బుధవారం కలె క్టరెట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంబం ధిత శాఖలఅధికారులతోజిల్లాస్థాయిసమన్వయ సమావేశం కలెక్టర్ ఆధ్వర్యంలోజరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సమాజం లో,బాలికలుఎదుర్కొంటున్నవేధింపులు,లైం గిక,దాడులు,బాల్యవివాహాలు, లింగవివక్ష ఆరోగ్య సమస్యలు వంటి వాటిని ధైర్యంగా ఎదుర్కొనేలా సిద్ధపర్చడమే లక్ష్యంగా అన్ని పాఠశాలల్లో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటుచేయాలన్నారు విద్యా,పోలీస్, మహిళాశిశు సంక్షేమ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.బాలికలు ఎదుగుదలతో పాటు వచ్చే ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత పరిశభ్రత,జీవననైపుణ్యంపై ఉపాధ్యాయుల ఆధ్వర్యంలోవైద్యుల సహకారంతో అవగాహన కల్పించాలన్నారు.బాలికలరక్షణకు తీసు కోవాల్సినచర్యలు లైంగికదాడులకు అడ్డుకోవడంపై అవగాహన సదస్సులు బాల్య వివా హాలు హింసతదితర సమస్యలపై క్షుణ్ణంగా తెలియచేయాలన్నారు.100, 1098, 181 వంటి టోల్‌ఫ్రీనంబర్లను పాఠశాలలో ప్రదర్శిం చాలన్నారు.ప్రతీనెలఒకసమావేశంఏర్పాటు చేసి బాలికలకుగుడ్,బ్యాడ్‌టచ్‌పై,మహిళల, బాలికలభద్రత చట్టాలపై, ఆర్థిక అక్షరాస్యత గురించి వివరించాలని సమస్యలు ఎదురైన సందర్భంలోఎవరిని సంప్రదించాలనే విష యంపై అవగాహన కలిగించాలన్నారు.బాలి కల సమస్యలను పరిష్కరించడానికి, వివిధ అంశాలలోవారిని చైతన్యపరిచేందుకు బాలి క,శిశు సాధికారత క్లబ్లు ఎంతో దోహదపడు తాయన్నారు.ఈసమావేశంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్,జీసీడిఓ గౌసియా బేగం, డిఏంఎచ్ఓ,రవీందర్,డిడబ్లూఓ ఫ్లోరిన్స్ లు పాల్గొన్నారు

## వశపాక సాలమ్మ కుటుంబాన్ని ఆదుకున్న -పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి 30 అక్టోబర్ (నవభూమి ):**రాయపర్తి మండలం సాలమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ టీం సభ్యుల తో తిరుమల పెల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో సాలమ్మ మరణించగా నిరుపేద కుటుంబం అని తెలియడంతో 50 కేజీల బియ్యం 5 కేజీల వంట నూనె అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎండి యూసుఫ్ నరోత్తం రెడ్డి గజవెల్లి ప్రసాద్ గజేందర్ రెడ్డి వర్షపాక రాజు, వర్షపాక రవి కొమురయ్య కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గంగుల లక్ష్మీ నరసమ్మకు నివాళులు అర్పించిన బిల్లా సుధీర్ రెడ్డి

**రాయపర్తి 30 అక్టోబర్ (నవ భూమి) :** రాష్ట్ర మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాతృమూర్తి గంగుల లక్ష్మీ నరసమ్మ ఇటీవల మృతి చెందారు. మాతృ వియోగం తో బాధపడుతున్న మాజీ మంత్రి గంగుల కమలాకర్ ను కలిసి పరామర్శించడంతోపాటు లక్ష్మీ నరసమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన గంగుల కమలాకర్ బాల్యమిత్రులు (క్లాసుమేట్స్ ) బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి,శ్రీనివాసరావు, మన్మోహన్ రెడ్డి, నర్సారెడ్డి. తదితరులు.



## ఎట్టకేలకు పనులు ప్రారంభం..!



**ములుగు-నవభూమి:** ఎట్టకేలకు బంజెరుపల్లి గ్రామానికి రహదారి పనులు ప్రారంభమయ్యాయి. ఈ మార్గంలో ఏర్పడిన గుంతల్లో కంకర నింపుతున్నారు.ఆ తర్వాత రోలర్‌తో తొక్కించి రహదారిని నిర్మించనున్నారు. రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా అక్టోబర్ 3న బంజెరుపల్లి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.60 లక్షలతో ఈ దారి నిర్మాణం జరుగుతుంది.మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ రోడ్డు నిర్మాణంలో జాప్యం జరుగుతున్న విషయాన్ని రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాల ద్వారా తెలుసుకొని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. పనుల ప్రారంభానికి ప్రత్యేక శ్రద్ధ చూపారు. త్వరగా చేపట్టి నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో 'న్యూస్‌టుడే' ప్రతినిధి కూడా రోడ్డు నిర్మాణం కోసం గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామస్థులతో సంతకాలు చేయించి తీర్మానం ప్రతులను గ్రామసభలో పంచాయతీ కార్యదర్శికి సమర్పించారు.తారుకు బదులు సిమెంట్ రోడ్డు గతంలో జంగాలపల్లి-బంజెరుపల్లి మార్గాన్ని తారుదారిగా నిర్మించేందుకు నిధులు మంజూరైనప్పటికీ పనుల్లో తీవ్ర జాప్యం ఏర్పడి నిధులు వెనక్కి వెళ్లాయి. గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగ్ అధికారులు మళ్లీ ప్రత్యేక చొరవచూపి కొత్త అంచనాలతో ప్రతిపాదించి నిధుల మంజూరుకు చర్యలు తీసుకున్నారు. ఒకటిన్నర కిలోమీటరు దూరమున్న ఈ రోడ్డును గతంలో తారుదారిగా చేయాలని నిర్ణయించినప్పటికీ.. ఎక్కువకాలం మన్నిక ఉండదని భావించి దాన్ని సిమెంటు రోడ్డుగా మార్చేందుకు ప్రతిపాదించి సీఈ కార్యాలయానికి నివేదించారు. పరిశీలించిన సీఈ కార్యాలయం రోడ్డు నిర్మాణానికి అనుమతిచ్చింది. కొత్తగా రూ.60 లక్షలు మంజూరుకాగా, టెండరు ప్రక్రియ పూర్తి చేసి పనులను గుత్తేదారుకు అప్పగించారు.ఈ రోడ్డు పూర్తయితే ములుగు మండలంలోని పలు గ్రామాలకు ఇది బైపాస్‌గా ఉపయోపడుతుంది. జంగాలపల్లి, బంజెరుపల్లి, సోమల్లపల్లి, రాంనగర్, కాసిందేవిపేట, పంచోత్కులపల్లి, రాయినిగూడెం, కొత్తూరు, యాపలగడ్డ, పెగడపల్లి, సర్వాపురం, అంకన్నగూడెం గ్రామాల ప్రజలకు దారి కష్టాలు తీరుతాయి. ప్రజలు సులువుగా ఈ గ్రామాలకు చేరుకుంటారు.

# అనారోగ్యంతో మృతి చెందిన నవీన్ భౌతిక కాయానికి జిల్లా కలెక్టర్ నివాళులు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**నవభూమి పాలకుర్తి అక్టోబర్ (30)** జిల్లాలోని దేవరుప్పుల మండలం తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న డి.నవీన్ అనారో గ్యంతో మరణించారు.విషయాన్ని తెలుసు కొని బుధవారంఅడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జనగామలోని మారుతీ షో రూమ్ దగ్గరలో ఉన్న వారి నివాసానికి వెళ్లి నవీన్ భౌతిక కాయంపై పూలమాలలువేసి ఘనంగా నివా ళులు అర్పించారు. అనంతరం వారికుటుంబ సభ్యులను కలెక్టర్ కలసి ఓధార్పుతో ధైర్యం చెప్పారు.

# చిన్న తరహా పరిశ్రమల సదుపాయాలపై అధికారులు తనిఖీ చేయాలి

## జనగామ న్యాయవాది రాగళ్ళ.శ్రీహరి

**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్-30:** చిన్నతరహా పరిశ్రమలసదుపాయాలపైజిల్లా ఫైరింగ్ అధికారులు తనిఖీ చేయాలని న్యాయవాది రాగల్ల.శ్రీహరి కోరుతున్నారుఈసందర్భంగాఆయన మాట్లాడుతూ,జిల్లా కేంద్రంలోని ఫైర్ అండ్ సేఫ్టీ కార్యాలయంలో లేబర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ కన్వీనర్ అడ్వ కేట్ రాగళ్ళ శ్రీహరి ఫైర్ అండ్ సేఫ్టీ స్థానిక ఇంచార్జి అధికారి జగదీష్కి వినతి పత్రం అందించడం జరిగిందనితెలిపారు.జనగామ జిల్లా కేంద్రంలో ఉన్న అన్ని షాపింగ్ మాల్స్ చిన్న తరహా పరిశ్రమలలో ఫైర్ అండ్ సేఫ్టీ సదుపాయ్యాలపై తప్పని సరిగా తనీఖీలు నిర్వహించాలన్నారు.లేనిచో వారికి ఫైర్ అండ్ సేఫ్టీకి సంబందించిన అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆయాషాపింగ్ మాల్స్ చిన్నతరహా పరిశ్రమ లలో పని చేసే కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని తక్షణమే చర్యలను తీసుకోవా లని అన్నారు.ఫైర్ అండ్ సేఫ్టీ లేని వారికి నోటీసులందించాలని ఫైర్ అండ్ సేఫ్టీకి సం బంచిన నియమావలిని పాటిస్తేనే తగుఅను మతులు ఇవ్వాలని లేబర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ కన్వీనర్, అడ్వకేట్ రాగళ్ళ శ్రీహరి సూచించారు.భవిష్యత్తులో ఫైర్ అండ్ సేఫ్టీ లేని కారణంగా యజమానులు కార్మికులకు గానీ ఆస్తిప్రాణనష్టంజరగకుండాచూడాల్సిన బాధ్యత ఫైర్ సేఫ్టీ అధికారులదే అని గుర్తు చేశారుఅలాగే ఫైర్ అండ్సేఫ్టీకోసంప్రభుత్వం తగినత మ్యాన్ పవర్ని నిధులను కేటాయిం చాలని ఈసందర్బంగా అడ్వకేట్ రాగళ్ళ శ్రీహరి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.




# ఈ ఉదయ భానుడి కిరణాలు



ఓం భాస్కరా...! ఓహెూ మహాశయా...!!
ఓ సాహిత్య సత్యమా..! సామాజిక న్యాయమా...!!
తూరుపు తల్లి శాంతి కిరణమా...!
తండ్రి రామయ్య తేజమా...!
కోకిలమ్మ కమ్మని కంఠమా...!
కోరకనే చేరిన రాగమా...!!
కొలువై ఉన్నావు మాతో
కలిసిపోయావు మాలో ఒకరిగా
మాకు తెలియదు మీరు పాడుతారని
మాకు తెలియదు పాడుతూ ఆడుతారని
స్పాట్ కొచ్చిన సీఇఓగానే చూసాము
మీ సిన్సీయార్టీని చూడముచ్చట
మీ స్వర గాన కచ్చేరు మనసు మురిసే తోట
ఏఈలకు కాల వ్యవధిని మరిపించు ప్రతి పూట
అధికారిగా అగుపించినా ఆత్మీయుడవే
మా అందరి పాలిట ప్రాతఃస్మరణీయుడవు
నీ వ్యక్తిత్వం మహెూన్నత శిఖరం
నీ సాహిత్యం కళా కౌశల్యం అద్భుతం మహాద్భుతం
తెలుగు భాషాబోధకుడిగా తెలంగాణల
అంచెలంచెలుగా ఎదిగిన భానుడా..!సాహిత్య భాస్కరుడా....!!
ఈ స్పాట్ అనే మహావృక్ష నీడన ఏసీఓ ద్వారా
మాకు అందివచ్చిన బహుదూరపు పాటల బాట పాఠబోధకుడ
మండే సూర్యరశ్మి రాకతో ముడిచిన పూలగొంతులచే
చిరునవ్వుల స్వరాగాలు పాడించిన కవి కమలాప్తుడా...
కలిమి కలతలు లేమి ఎతాలు కష్ట సుఖాలు
మరిచిపోయి ఆస్వాదించితిమి మీ మధురగాన సుధలు
అందరిని ఉత్తేజ పరిచిన ఉదయభానుడా
సాహిత్య సౌందర్య భావములను వర్ణించ
నా వశమా...! నినుకొలచ నా తరమా...!!
నిజంగా భాస్కరన్నా...! నీవు పూర్ణ పురుషుడవు...!!
సహ ఉపాధ్యాయిని

రామ నిర్మల
తెలుగు ఉపాధ్యాయురాలు
**9493437865**

# రాష్ట్రపార్టీ అదేశాల మేరకు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్

**పాలకుర్తి నవభూమి అక్టోబర్ (30)** బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాలకుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు బుధవారం బాణాసంచాలుకాల్చి సంబరాలను జరుపుకున్నారని మండల పార్టీ అద్యక్షులుపసునూరి నవీన్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,అధికారంలోకివచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై 18,500కోట్ల విద్యు త్ చార్జీల భారన్ని మోపాలనే ప్రయత్నాన్ని, రాష్ట్రబీఆర్ఎస్ మాజీ మంత్రులు హరీష్ రావు,ఎర్రబెల్లి దయాకర్రావు,జగదీశ రెడ్డిలు రాష్ట్ర ప్రజలపై భారం పడకుండా ఆపడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరుపుకోవడం జరిగిందన్నారు. అధికారం ఉన్న లేకున్నా ప్రజల కోసం పని చేసే ఏకైకపార్టీ బీఆర్ఎస్ అన్నారు.ఈకార్య క్రమంలో మాజీ జెడ్పిటిసి పుస్కూరి. శ్రీనివా సరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,పాలకుర్తి పట్టణ అధ్య క్షులు కడుదుల కరుణాకర్రెడ్డి,మాజీ సర్పం చులుకత్తి సైదులు,మాటూరి.యాకయ్య, శ్రీపాల్, పాలకుర్తి పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బాల అశోక్ రెడ్డి, పార్టీ నాయకులు, మడికొండ ఎల్లయ్య, మహేందర్నాయక్,వెంకట్ నాయక్, కమ్మగాని వెంకటేశ్వర్లు, గాదె పాక శ్రీనివాస్, సోషల్ మీడియా నాయకులు జోగు గోపి, తదితరులు పాల్గొన్నారు.



# హెూరా హెూరీగా జరుగుతున్న కబడ్డీ టోర్నమెంట్

## దీపావళి సందర్భంగా కాటారం డివిజన్ సాయి కబడ్డీ పోటీలు

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్





**కాటారం,అక్టోబర్ 30 నవభూమి ప్రతినిధి:** భారత విద్యార్థి సమైక్య (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో అక్టోబర్ 29, 30, 31 తేదీలలో జరుగుతున్న కబడ్డీ పోటీల్లో అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున జట్లుపాల్గొని వాళ్ళ ప్రతిభను చాటుకోవడం జరుగుతుంది. నువ్వా,నేనా అనే రీతిలో వివిధ గ్రామాల నుండి వచ్చిన కబడ్డీ జట్లు హెూరా హెూరీ పోటీలు కొన సాగుతున్నాయి.ఈ పోటీలు గురువారంతో ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీ ల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 10,000/- రూపాయలు, ద్వితీయ బహుమతి 5000/- రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ టోర్నమెంటుకు పీటీలు గా వ్యవహరిస్తున్న హెూండా కార్తిక్,రాజు,శేఖర్,కార్తీక్, అంకూస్,శీను,శీను, కిరణ్,ఓదెలు,ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు,కాటారం డివిజన్ కార్యదర్శి కిషోర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు,కాటారం మండల కమిటీ సభ్యుడు ఈశ్వర్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా బాణసంచా విక్రయించరాదు -ఎస్సై శ్రావణ్ కుమార్



**రాయపర్తి 30 అక్టోబర్(నవభూమి ) :** దీపావళి పండుగను పురస్కరించుకొని రాయపర్తి మండల ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని దుకాణా దారులు ఎవరూ కూడా అనుమతి లేకుండా బాణాసంచా విక్రయించ రాదని.అనుమతి గల దుకాణదారులు చట్టంలో పేర్కొన్న విధంగా ఫైరు సంబంధిత శాఖల అన్ని రకాల అనుమతులు తీసుకోవాలని అనుమతి లో పేర్కొన్న విధంగా అన్ని రకాల ఫైర్ సేఫ్టీ పద్ధతులు , పరికరాలు ఉండేవిధంగా చూసుకోవాలని ఎవరైనా దుకాణదారులు అనుమతి లేకుండా బాణాసంచా నిలువచేసిన లేదా విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడునని బాణాసంచా నిలువ మరియు అనుమతి లేకుండా అమ్మేవారి వివరాలు ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరని రాయపర్తి ఎస్సై శ్రావణ్ కుమార్ తెలియజేశారు